నవభూమి

హైదరాబాద్

13 జూన్ ,2025 శుక్రవారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in


# ఏకకాలంలో ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల నిర్మాణం?

- దక్షిణభాగం అలైన్‌మెంట్‌పై కీలక సూచనలు
- త్వరలో కేంద్రానికి నివేదిక పంపాలని సీఎం నిర్ణయం
- కేంద్రం ఆలస్యం చేస్తే హెచ్ఎండీఏతో నిర్మాణంపై ఫోకస్..!
- రీజినల్ రింగు రోడ్డుపై సీఎం సమీక్ష

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర, దక్షిణ మార్గాలు ఒకేసారి నిర్మించే అవకాశాలపై రాష్ట్ర సర్కారు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గురువారం ఆర్ఆర్ఆర్ ఉత్తర/ దక్షిణ మార్గాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ ప్రాథమికంగా ఖరారైందని ఆయనకు అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేసి కేంద్రానికి నివేదించాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంతోపాటు దక్షిణ భాగం నిర్మించాలని కోరుతూ పలుమార్లు ప్రధాని మోదీ, కేంద్ర రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి పత్రాలు సమర్పించారు. ఒకవేళ ఉత్తర భాగంతోపాటు దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ నిర్మాణంపై కేంద్రం ఆలస్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అంశాలపై కీలకంగా సీఎం సమీక్షించారు. దక్షిణ భాగ నిర్మాణానికి ఎప్పుడు ఆమోదం తెలుపుతారన్న విషయమై కేంద్రం నుంచి స్పష్టత తీసుకోనున్నారు. ఈ విషయంలో జాప్యం చేస్తే.. హైదరాబాద్ మెట్రో డెవల్‌పమెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) పరిధిలో నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అలా నిర్మాణం చేపడితే తీసుకోవాల్సిన చర్యలు, ఆర్థికాంశాలపై అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేసినట్లు వినికిడి.



వాస్తవంగా ఉత్తర భాగం కంటే దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ నిర్మాణంతో వేగంగా అభివృద్ధి జరుగుతుందనే చర్చ తొలి నుంచీ ఉంది. కానీ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఆర్ఆర్ఆర్ మంజూరైంది. దీంతో కేంద్రంతో చర్చించిన గత ప్రభుత్వం తొలుత ఉత్తరభాగం నిర్మాణానికి ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవడంతో దక్షిణ భాగం మార్గానికి ఆమోదం ఆలస్యమవుతూ వచ్చింది. రాష్ట్రంలో 2023లో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ఆర్‌పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఉత్తర భాగంలో ఆటంకాలన్నీ పరిష్కరించింది. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగానే ఉత్తరభాగం నిర్మాణం నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. రెండు భాగాలు ఒకేసారి నిర్మిస్తే నిర్మాణ వ్యయంతోపాటు దక్షిణ భాగ భూముల సేకరణకు పరిహారం ధరలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వం వివరించినా కేంద్రం సమాధానమూ చెప్పలేదు.. నిర్ణయమూ తీసుకోలేదు. కేంద్ర నిర్ణయానికనుగుణంగా ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిర్ణయానికి రావాలని సమీక్షలో ప్రాథమికంగా నిర్దారణకు వచ్చారు. అయినా, దక్షిణ భాగం విషయమై మరోమారు కేంద్ర మంత్రులను కలిసి వివరించాలనుకుంటున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ నిర్మించే రేడియల్ రోడ్లు, హైబ్రీడ్ యాన్యునిటీ మోడల్‌లో అభివృద్ధి చేసే రోడ్లపైనా సమీక్షించారు.

**హైకోర్టులో సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట**

'కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఎత్తేస్తారు' అని వ్యాఖ్యానించడంతోపాటు కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో వైరల్ చేసిన అంశంలో నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి మేజిస్ట్రేటు కోర్టులో ఉన్న ఈ కేసుపై ఈ నెల 23 వరకు ఎలాంటి విచారణ జరగకుండా స్టే విధించింది. బీజేపీ, అమిత్ షాపై తప్పుడు ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజే పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వ ర్లు దిగువ కోర్టులో ప్రయువేటు కంప్లైంట్ దాఖలు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈనెల 23 వరకు దిగువ కోర్టులో విచారణలో ఉన్న అన్ని రకాల ప్రొసీడింగ్స్‌పై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది.

## పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు
# మన సంస్కృతికి చిహ్నం

5



## మెట్రో కారిడార్-6 పనులపై
# హైకోర్టు స్టే

### వారసత్వ కట్టడాలపై సమీక్ష చేయకుండా చేపట్టకూడదని ఆదేశం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వారసత్వ కట్టడాలపై ప్రభావం ఎంత ఉంటుందో సమీక్షించే హెరిటేజ్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరపకుండా మెట్రో రెండో దశ కారిడార్-6 పనులు చేపట్టకూడదంటూ హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీచేసింది. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న ఈ మార్గంలో చార్మినార్, ఫలక్‌నుమా వంటి వారసత్వ కట్టడాలపై పడే ప్రభావాన్ని అంచనా వేయకుండా పనులు జరపకూడదని తెలిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు మూడు వారాల సమయం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం కోరడంతో అప్పటివరకు స్టే ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంది. యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్(ఏపీడబ్ల్యూఎఫ్) సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ రహీమ్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్, ఇతర హెరిటేజ్ చట్టాల ప్ర కారం స్వతంత్ర నిపుణుల కమిటీతో వారసత్వ కట్టడాలపై పడే ప్రభావాన్ని మదింపు వేయాల్సి ఉం టుందని, కానీ దాన్ని అమలు చేయలేదని తెలిపారు. దీనిపై గురువారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ ఏడా ది జనవరి 31న పిటిషన్ దాఖలు కాగా తొమ్మిది వాయిదాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని గుర్తించింది. మరోసారి మూడు వారాల సమయం ఇచ్చి విచారణను వాయిదా వేసింది.

## తెలంగాణలో భారీగా
# ఐఏఎస్‌ల బదిలీలు

- తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలు
- మొత్తం 36 మంది అధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు
- హైదరాబాద్ కొత్త కలెక్టర్‌గా హరిచందన దాసరి నియామకం
- పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ జిల్లాల కలెక్టర్ల మార్పు
- కీలక శాఖలకు నూతన సారథులు, తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆదేశం

7

## జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడుగా చిలుక నాగరాజు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12:** జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడుగా చిలుక నాగరాజును జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ నియమించారు. హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జరిగిన పార్టీ సమావేశంలో సీనియర్ కార్మిక నాయకుడు, కాంట్రాక్టర్ చిలుక నాగరాజును జై స్వరాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి కేఎస్ఆర్ గౌడ ఆహ్వానించారు. పార్టీ నాయకుల ఏకగ్రీవ నిర్ణయంతో నాగరాజును గ్రేటర్ హైదరాబాద్ జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ అధ్యక్షుడుగా ఆయన ప్రకటించారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, అదే విధంగా జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడకు, జేఎస్టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, జేఎస్టీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటాపురం డివిజన్ దొడ్డి అల్వాల్లో బుక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూన్ 12:** అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన నోటుబుక్కులు యూనిఫామ్ లను కాంగ్రెస్ నాయకులు 134.135 డివిజన్లో పంపిణీ చేశారు 135 డివిజన్ దొడ్డి అల్వాల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ మరియు యూనిఫామ్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి డివిజన్ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వాదులు అల్వాల్ సర్కిల్ మహిళా విభాగం అధ్యక్షురాలు వీనస్ మేరీ లక్ష్మి జ్యోతి మల్లెల శివ బి ఎన్ రమేష్ సంజీవ్ కుమార్ కేబుల్ శేఖర్ సాయికుమార్ జనార్ధన్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు ఓల్డ్ ఆల్వాల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం 134 డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డితో కలిసి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఓల్డ్ ఆల్వాల్ లో ప్రభుత్వం సరఫరా చేసిన నోట్ బుక్స్ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు ఇన్చార్జి హెచ్ఎం సునీత విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు





# విద్యార్థుల భవిత ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్‌లోకి
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి అందించాలి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12:** ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలి నాలుగు నెలల అద్దె బాకాయిలు విడుదల బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. 2025-26 విద్యాసంవత్సరం బుధవారం నుంచి పునఃప్రారంభం కావడంతో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాల విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో, విద్యాబోధనలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవితవ్యం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. రాష్ట్రం, దేశం గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రేపటి భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, బీసీ సంక్షేమ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగునెలల అద్దె బకాయిలు విడుదల చేసింది. భవనాల యజమానులతో సంప్రదించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో పరిశుభ్రత పాటించాలని, దోమల నుంచి రక్షణ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, వసతి సామాగ్రి వెంటనే అందించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారులు నెలవారీ రిపోర్ట్స్ తెప్పించుకోవాలని, ప్రయత్న లోపాలు లేకుండా విద్యార్థులకు విద్య, వసతులు అందించాలన్నారు. ప్రభుత్వ పరంగా మౌలికసదుపాయాలు కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు విద్యార్థులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో, హాస్టల్ లో ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధింత ప్రిన్సిపాల్, వార్డెన్ ల దృష్టికి తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసకోవాలని ఆయన అన్నారు. సరైన సదుపాయాలు లేని పాఠశాలను గుర్తించి వాటిని చక్కదిద్దే ప్రయత్నం చేయాలి. కిచెన్, వాటర్ ట్యాంక్ లు, మరుగుదొడ్డులు, బాత్ రూంలు, పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తచెదారం తొలగించాలి. వసతి సదుపాయాలు సమగ్రంగా అందేలా చూడాలి. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారి కాస్మటిక్ చార్జీలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఇందుకు సంబంధించి విద్యార్థులందరికీ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యబోధనలో నాణ్యమైన ప్రమాణాలు పాటించాలి. ప్రతి విద్యార్థికి అన్ని సదుపాయాలు అందించి సంస్థ గర్వపడేలా వారి ఉన్నతి ఉండాలి. అన్ని విషయాలను కూలంకుషంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారి నెలవారి ఆరోగ్య పట్టికను సిద్దం చేయాలి. ప్రతినెలా ఎత్తు, బరువు నమోదు చేయాలి. అకడమిక్ వ్యవస్థను పటిష్టం చేయాలి. నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేయాలి. రాష్ట్రస్థాయిలో పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో బీసీ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఫస్ట్ ప్లేస్ లో ఉండాలి. ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ లో అకడమిక్ ప్రొఫైల్ తయారు చేయాలి. పదోతరగతి విద్యార్థి 8,9 తరగతల్లో వారి సబ్జెక్ వారి మార్కులు పరిగణనలోకి తీసుకుని, ఏ సబ్జెక్ లోనైనా వెనుకబడి ఉంటే ఆ సబ్జెక్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మంచి ఫలితాలు సాధిచడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతినెలా ఆర్ సి వోలు, డిబిసిడివో లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజెపి సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీ లు తిరుపతి, మద్దిలేటి, ఎంబిసి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇవో అలోక్ కుమార్, బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జెడి ఇందిర తదితర ఉన్నతాధికారులు, ఆర్ సి వోలు, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్లు పాల్గొన్నారు.

### పేదలకు అండగా వారి అభివృద్ధి లక్ష్యంగా

# కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, జూన్ 12, (నవభూమి ప్రతినిధి) :** పేదల అభివృద్ధే తమ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ముస్లిం మైనారిటీ మహిళలకు సుమారు 200 కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తనపై నమ్మకంతో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవిని అందించిన పార్టీ అధినేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, తన రాజకీయ గురువు తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో సన్న బియ్యం పంపిణీ, మూడు నెలల రేషన్ ముందుగానే ఇవ్వడం వంటి కార్యక్రమాలు ప్రజల నుంచి మంచి స్పందన పొందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, పట్లోళ్ల నాగిరెడ్డి, వేణు, డివిజన్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



## మాచబొల్లారంలోని హరిజన్ బస్తీ కుమ్మర్ బస్తీలో సిసి రోడ్డు పనుల ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్











**అల్వాల్, నవభూమి ప్రతిని, జూన్ 12:** మాచబొల్లారంలోని హరిజన్ బస్తీ మరియు కుమ్మర్ బస్తీలలో సిసి రోడ్డు అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నామని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర చెప్పారు . గురువారం ? 9 లక్షల మంజూరు వ్యయంతో, ఈ కీలకమైన లింక్ రోడ్డు ఈ మురికివాడ ప్రాంత నివాసితులకు రోజువారీ రాకపోకలను గణనీయంగా సులభతరం చేస్తుంది మరియు మొత్తం ప్రయాణాన్ని మెరుగుపరుస్తుంది వివరించారు.స్థానిక నివాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు డివిజన్ 133 యొక్క కార్యకర్తలకు వారి క్రియాశీల మద్దతు మరియు సమిష్టి కృషికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, దేవేందర్, కొండల్ రెడ్డి, విష్ణు, వివిఆర్, వెంకటేష్ గౌడ్, రాము, సెల్వరాజ్, శ్రీను, రవి, పాల్గొన్నారు మచ్చ బొల్లారం హైస్కూల్లో నోటుబుక్కులు యూనిఫాంలో పంపిణీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన రోజున యూనిఫాం మరియు పుస్తకాలను సరఫరా చేయడానికి చొరవ తీసుకున్న విద్యార్థులకు జెడ్‌పిహెచ్‌ఎస్ మాచబొల్లారం పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసామని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర చెప్పారు

### విద్యార్థుకు పాఠ్యపుస్తకాలు,యూనిఫారంలను

# పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** 2025-26 విద్య సంవత్సరం ప్రారంభం బడి బాటను పునస్కరించు కొని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్,చిలకనగర్ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్.ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి ఎంతోమంది మేదస్సు కలిగిన మేధావులను అందించినవి.ప్రభుత్వ పాఠశాలలు విశాలమైన క్రీడా ప్రాంగణములను కలిగి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులను కలిగి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని మెరుగుపరుస్తున్నవి.ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు దేశంలో అత్యున్నత స్థాయి సర్వీస్ అయినా ఐఏఎస్,ఐపిఎస్ లను సాధించిన వారు ఎందరో ఉన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పోటీ పరీక్షలలో అర్హత పొందిన సిబ్బంది ఉంటారు,మీరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదల తో ఏకాగ్రతతో



చదివి అత్యున్నత స్థానాన్ని చేరు కోవాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి,బి.ఆర్.ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాన్స్టెన్సీ ఇంచార్జ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైడ్ ఏ గోద్రేజ్ 2025: ప్రతీకాత్మకతకు అతీతంగా

# ఎల్‌జిబిటోక్వఐఎ స్వరాలు,వ్యాపారాలు

**ఖైరతాబాద్ జూన్ 12 (నవభూమి ప్రతినిధి)** గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్‌లో దశాబ్ద కాలంగా సాగుతున్న సాంస్కృతిక చేరిక ప్రాజెక్టుపై ఈ సంవత్సరం, ప్రైడ్‌ఏగోద్రేజ్ నిర్మించబడింది. ఇది నిజమైన క్వీర్ కథ చెప్పడం, వ్యవస్థాపక స్ఫూర్తి , కళాత్మక వ్యక్తీకరణ కోసం అర్థవంతమైన వేదికను సృష్టించడానికి ఉద్దేశించబడింది.ఈ గ్రూప్ ఇటీవల గోద్రేజ్ క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ షా నేతృత్వంలో దాని ప్రధాన కార్యాలయం గోద్రేజ్ వన్‌లో ఒక శక్తివంతమైన ప్రైడ్ మార్చ్‌ను నిర్వహించింది. సంస్థ లోపలి సీనియర్ నాయకులు ఈ మార్చ్ లో చేరారు. ఈ మార్చ్ భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా గోద్రేజ్ యొక్క క్వీర్ ఉద్యోగులు, వారి మిత్ర సంస్థలతో సహా %ూ+దీూ×ూ%ం కమ్యూనిటీతో సంఘీభావానికి శక్తివంతమైన ప్రదర్శనగా నిలిచింది.ప్రైడ్‌ఏగోద్రేజ్ 2025 కార్యక్రమం పిచ్ బజార్‌తో ప్రారంభమైంది. ఇక్కడ డజనుకు పైగా ప్రచురించబడని క్వీర్ రచయితలు ప్రచురణకర్తలు మరియు మీడియా నిపుణులతో కనెక్ట్ అయ్యారు. సమాంతరంగా, క్వీర్ బజార్‌లో క్వీర్ యాజమాన్యంలోని చిన్న వ్యాపారాల ఉత్పత్తులను ప్రదర్శించారు. ప్రైడ్‌ఏగోద్రేజ్ 2025 లో ప్రత్యేక ఆకర్షణగా 'క్వీర్ డైరెక్షన్స్'ను విడుదల చేయటం. వెస్ట్‌ల్యాండ్ బుక్స్‌తో కలిసి చేసిన మార్గదర్శక ప్రచురణ ఇది. ఈ వేడుక గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ మద్దతుతో ' ఝుమ్కేవాలి' నాటకం యొక్క అద్భుతమైన ప్రదర్శనతో ముగిసింది. రోజంతా జరిగిన వేడుక సంస్కృతి, సంభాషణ మరియు సమాజాన్ని ఆలోచనాత్మకంగా రూపొందించిన అనుభవాల ద్వారా సజావుగా మిళితం చేసింది.ఈ వేడుక గురించి తనను ఎక్కువగా ఉత్తేజపరిచేది ఏమిటంటే, తాము ఇంద్రధనస్సు జెండాలకు మించి నిజమైన అవకాశాలను సృష్టించడానికి ఎలా ముందుకు వచ్చామన్నది " అని గోద్రేజ్ డీఈఐ ల్యాబ్ హెడ్ మరియు క్వీరిస్తాన్ రచయిత పర్మేష్ షహాని అన్నారు. "క్వీర్ రచయితలు తమ కథలను పరిశ్రమ నిపుణులకు అందించడానికి తగినంత నమ్మకంగా ఉన్నప్పుడు, చిన్న క్వీర్ వ్యాపారాలు తమ నైపుణ్యం ప్రదర్శించడానికి ఒక














వేదికను పొందినప్పుడు, సమ్మిళితత అనే భావన పని చేస్తుందని మీకు తెలుస్తుంది. మేము వైవిధ్యం గురించి మాత్రమే మాట్లాడటం లేదుబీ క్వీర్ స్వరాలు వృద్ధి చెందడానికి మేము చురుకుగా మార్గాలను సృష్టిస్తున్నాము" అని అన్నారు. గొప్ప కథలు గొప్ప వేదికలకు అర్హమైనవనే మా నమ్మకాన్ని క్వీర్ డైరెక్షన్స్ విడుదల సూచిస్తుంది" అని వెస్ట్‌ల్యాండ్ బుక్స్‌లో ప్రచురణకర్త కార్తీక వి.కె. అన్నారు.ఈ నెల అంతటా గ్రూప్ సంస్థలలో ఈ కమ్యూనిటీ సంబంధిత కార్యక్రమాలు జరుగనున్నాయి.

## ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్స్ పంపిణీ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 12 జూన్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథులుగా మన్సూరాబాద్ చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ స్కూల్ యూనిఫాములు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్స్ కి దీటుగా విద్యార్థుల విద్యాభ్యాసాన్ని సులభతరం చేయడం, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల విశ్వాసాన్ని పెంచడం, అలాగే విద్యా రంగంలో సమాన అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా స్కూల్ ఆరంభంలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాములు ఇవ్వడం ఆనంద దాయకమని అదే విధంగా పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మరిన్ని సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇచ్చే వస్తువులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కవిత, టీచర్లు సరిత, స్వరాజ్యం, అంగన్వాడి టీచర్ సుమతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



## ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ -నవభూమి:ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నాడు గాయపడి సోమాజిగూడ యశోధ హాస్పిటల్‌లో జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రిని సందర్శించారు. ఎమ్మెల్యే పల్లా సతీమణి నీలిమని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకుని జన జీవనంలోకి రావాలని ఆకాంక్షించారు.

## బాక్స్ కల్వర్ట్ శాంక్షన్ చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




ఉప్పల్-నవభూమి: రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ వాసులకు,కాలనీలో దేవాలయానికి వివిధ కాలనీల వచ్చే భక్తులకి రావడానికి వెళ్లడానికి వచ్చే మార్గం తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీకి ఒక బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపించాలని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను కాలనీవాసులు సర్వ సత్తయ్య యాదవ్,ఏ విజయేందర్ రెడ్డి , గోవింద్,అశోక్,శ్రీను,నవీన్, గోపాల్,పరశురామ్,ఐలేష్ యాదవ్, తీసుకురాగా వారు స్వయంగా జోనల్ కమిషనర్ వారిని కలిసి కాలనీవాసుల సమస్యను వివరించి 34 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో బాక్స్ కల్వర్టు సాంక్షన్ చేయించారు.చాలా సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్న కాలనీవాసుల సమస్యను తీర్చినందుకు ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డికి కాలనీవాసులు ఏ విజయేందర్ రెడ్డి,సర్వ సత్తయ్య యాదవ్,ఏ, విజయేందర్ రెడ్డి,గోవింద్ , అశోక్,శ్రీను,నవీన్, గోపాల్,పరశురామ్,ఐలేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బడి గంట మోగింది

### బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 12 జూన్ హయత్ నగర్ డివిజన్ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాలను స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది, అదేవిధంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు పిల్లల విద్యాభ్యాసంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఉచిత పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరుగుతుందని, కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచి విద్య బుద్ధులు నేర్చుకుంటూ వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఇందిరా ,పాఠశాల సిబ్బంది రామ దేవి , గంగాధర్ , శ్రీదేవి , సులోచన , డి. శ్రీనివాస్ , కె శ్రీనివాస్ , బీజేపీ నాయకులు వస్పరి వెంకటేష్ , ఎర్ర శ్రీకాంత్ బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలు వరదలపై

# అప్రమత్తంగా ఉండాలి

- వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు
- ప్రకృతి విపత్తుల విభాగం బలోపేతానికి ఉన్నత స్థాయి కమిటీ
- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- నష్టం జరిగాక కాదు.. నష్టం జరగకముందే స్పందించాలి







హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12: హైదరాబాద్ :- ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ( ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ , ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకొంటూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.గోదావరి , కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమీషనర్ , అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమీషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్ , నీటిపారుదల, ఆర్ %డ% బి, ఆరోగ్య శాఖల కమీషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని , ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు.ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంతవరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా పరీవాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.రెవెన్యూ విపత్తుల నిర్వహణా శాఖ మూసపద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు . హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ %డ% కంట్రోల్ సెంటర్ కు, నిర్వహణ ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని , గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, (అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ శాఖ, మరియు ప్రత్యేక పోలీస్ విభాగంలోని %ాణ=ఖీ%) సహాయంతో తో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వరద నియంత్రణ కట్టలు, చిన్న-మధ్య తరహా కాల్వలు, వర్షపు నీటి డ్రెయిన్‌లు మొదలైన వాటిని పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రతి మండలానికి వరద ప్రతిస్పందన ప్రణాళిక సిద్ధం చేయాలి %-% ఇందులో ఖాళీ చేయుటకు మార్గాలు, రిలీఫ్ క్యాంపుల ప్రదేశాలు, సంప్రదించవలసిన నెంబర్లు మొదలైనవి ఉండాలన్నారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, అత్యవసర మరియు పొడి ఆహార కిట్లు ముందే సిద్ధంగా ఉంచాలి.ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ మరియు ఆరోగ్య శాఖల సామాన్యంతో పనిచేయాలని కంట్రోల్ రూములు ప్రారంభించాలని అత్యధిక ప్రమాద ప్రాంతాలలో స్థానిక రేస్క్యు బృందాలను ఏర్పాటు చేసి, వారికి ఖాళీ చేయుట, తక్షణ స్పందన చర్యలపై శిక్షణ ఇవ్వాలన్నారు.అత్యవసర సమయాలలో, వరద భద్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.మొబైల్ వైద్య బృందాలను, అవసరమైన మందులు, నీటి శుద్ధి మాత్రలు, పారిశుద్ధ్య కిట్లు వంటివి తగిన మొత్తంలో అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కమీషనర్ హరీష్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం, ఆదిలాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల్, ములుగు, నిర్మల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## మాజీ నక్సల్స్‌కు తక్షణమే ఇంటి స్థలాలు ఇవ్వాలి

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12: ప్రభుత్వ పిలుపు మేరకు లొంగిపోయిన మాజీ నక్సల్స్ కు తక్షణమే ఇంటి స్థలాలు ఇవ్వాలని జై స్వరాజ్ పార్టీ డిమాండ్ చేసింది. వివిధ సందర్భాలలో ప్రభుత్వం పిలుపు మేరకు అనేక మంది నక్సల్స్ లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిశారని, వారికి ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేదని జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్ పేర్కొన్నారు. హైదరాబాద్లోని గన్ పార్క్ అమర వీరుల స్థూపం వద్ద మాజీ నక్సల్స్ నిర్వహించిన ధర్నాకు జై స్వరాజ్ పార్టీ మద్దతు ఇవ్వడమే కాకుండా వారి తరఫున మాట్లాడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే వివిధ సందర్భాల్లో లొంగిపోయిన మాజీ నక్సల్స్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కృష్ణ మోహన్ అన్నారు. మాజీ నక్సల్స్ నిర్వహించిన ధర్నాలో రమేష్, గాజుల యాదగిరి, వి.బాలయ్య, కె. చంద్రమౌళి, టి. భిక్షపతి, గంధమల్ల శ్రీనివాస్, కట్టల విజయలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# ఇక్కత్ ఉత్పత్తులు మన సంస్కృతికి చిహ్నాం




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12:**గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామం లో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు .అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని ,ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని ,ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు.పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని,గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని ,భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం తో పాటు ,మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐ టి, ఐ ఐ టి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్ ,డిజైనింగ్ ,డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు .పోచంపల్లి చేనేత కార్మికుల తో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు, ఉత్పత్తి ,కలర్ ,మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని,ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న



ఒక కళ అని అన్నారు.హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినందనీయమని అన్నారు.నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల కు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు .రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు .అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు.టెస్కో ద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నామని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని ,రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కు యాదాద్రి భువనగిరి జిల్లా కు త్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు .యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లిలో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని ,దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్,డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని ,ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు.అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వం నేత కార్మికుల కోసం అమలు చేస్తున్నవివిధ పథకాల





రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





వల్ల నేత కార్మికులకు ఆత్మస్థైర్యం తో పాటు, జీవన ప్రమాణాలు పెరిగాయని ,త్రిఫ్ట్ పథకం వల్ల తనాకు రెండు లక్షల 15 వేల రూపాయలు వచ్చాయని ,పిల్లల చదువుకు వినియోగించానని,అయితే నేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . భారత గగన అనే నేత కార్మికు రాలు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోతే నలుగురు పిల్లల్ని చేనేత పైన ఆధారపడి బ్రతికించు కుంటున్నానని, ప్రభుత్వం త్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందని అయితే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలు రెండు వేల రూపాయల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయని, దీని ద్వారా ఇళ్లు నిర్మించుకున్నని, తమకు చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు.మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందని ,తన భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి లేకుండేదని,ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు.తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లి లో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని,నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు ,ఒక పోచంపల్లి చీర ,దోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా ,నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను ,ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్ ,ల్మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ,ఇతర అధికారులు పాల్గొన్నారు .

# అర్హులైన నిరుపేదలు సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ -జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుదారులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన 4.30 లక్షల రూపాయల విలువ గల మూడు ఎల్వోసీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా 125 - గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ - బి ప్రాంతానికి చెందిన ఎన్.అర్జున్ కేరాఫ్ విజయ్ కుమార్ (24), 132 - జీడిమెట్ల డివిజన్ వినాయక్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి పలివన్ అజీజ్ తండ్రి పలివన్ ఇస్మాయిల్ (3), దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ వార్డుకు చెందిన తిలక్ జ్యోతి తండ్రి టి. అశోక్ (30) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధులను మంజూరు చేయించి లబ్ధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆరోగ్య బాగుకై అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రిసహాయనిధినిసద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యాన్ని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, బోయిని మహేష్, సంధ్యా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా : కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అందరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.





# కేసీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి: ఎంపీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌కి భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలి: ఎంపీ వద్దిరాజు వ్యవసాయాన్ని,రైతన్నలను గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్‌ని కాళేశ్వరం కమిషన్ విచారించడం తీవ్ర అభ్యంతరకరం: ఎంపీ వద్దిరాజు కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ నిర్మించి బీడు వారిన రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇందుకు భిన్నంగా కాంగ్రెస్ పాలకులు కమిషన్ ఏర్పాటు చేసి కేసీఆర్ ను విచారించడం అక్రమం, అన్యాయం,తీవ్ర అభ్యంతరకరమన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ రికార్డ్ సమయంలో నాలుగేళ్లలోనే పూర్తి చేయించి 2కోట్ల 42లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీళ్లిచ్చి చెరువులు,కుంటలు నింపి, భూగర్భ జలమట్టాలను బాగా పెంచి రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దారని ఎంపీ రవిచంద్ర వివరించారు.సమైక్య రాష్ట్రంలో దండుగ అనుకున్న వ్యవసాయాన్ని తెలంగాణ సాధించాక కేసీఆర్ ఆచరణలో పండుగ చేసి నిరూపించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతుల కష్టాలను కడతేర్చి దేశానికి ఆదర్శంగా నిలిచిన కేసీఆర్ ను భారతరత్న పురస్కారంతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా కర్ణాటకలోని రాయచూరులో గురువారం జరిగిన ముగింపు ఉత్సవాలకు ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు సీ.విఠల్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,దివి రాంకుమార్ తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాయచూరు మున్నూరుకాపు సమాజం అధ్యక్షులు బెల్లం నర్సారెడ్డి,ముంగారు సాంస్కృతిక రాయచూరు అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల ఆధ్వర్యాన నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి ఎడ్ల పందేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కాపులం అంటే కష్ట జీవులమని,రైతు బిడ్డలమని,అన్నదాతలమని చెప్పారు.మున్నూరుకాపు,బలిజ,కాపు,తెలగ, తూర్పు కాపు,ఒంటరి అనే వేర్వేరు పేర్లతో పిలువబడుతున్న మనమందరం అన్నదమ్ముల పిల్లలమేనని పేర్కొన్నారు.మనం దేశంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నామని,వచ్చే ఏడాది జరిగే జనగణన-కుల గణన సందర్భంగా మున్నూరుకాపు అని తప్పనిసరిగా నమోదు చేసుకుందామన్నారు.మన పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దుకుంటూ వ్యాపార,రాజకీయ రంగాలలో కూడా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మున్నూరుకాపులం ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ,పరస్పర సహకారంతో రాజ్యాధికారం దిశగా వడివడిగా అడుగులేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళీకరణ విధానాలతో పెట్టుబడులు తరలివచ్చి హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని తెలిపారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా 25 ఏండ్ల నుంచి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న పాపారెడ్డికి తెలంగాణ మున్నూరుకాపు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, ఇదేవిధంగా మరో 25 సంవత్సరాలు జరుపుతూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.పాపారెడ్డి, నర్సారెడ్డిలు రవిచంద్ర,విఠల్,పురుషోత్తమ రావు, కనకయ్య,రజిత్‌కుమార్,సుధీర్ కుమార్, రఘు, రాంకుమార్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,భేతి శ్రీధర్,కొట్టే వెంకట నారాయణ తదితర ప్రముఖులను పూలమాలలు,శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పోటీలలో విజేతలుగా వాటి యజమానులకు ఎంపీ వద్దిరాజు,పాపారెడ్డిలు నగదు బహుమతులు అందజేశారు.ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో చౌకీమఠ్ జగద్గురు సిద్ధలింగ మహాస్వామి,స్థానిక ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 22వ వార్డుకు చెందిన డ్రీమ్ వ్యాలీ, ఇందిరమ్మ కాలనీ ఫేస్ - 1, గ్రీన్ పార్క్ కాలనీవాసులు మాజీ వార్డు సభ్యులు సంధ్యా హనుమంతరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆయా కాలనీలలో మౌలిక వసతులు అన్ని దాదాపు పూర్తయ్యాయని, అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్డు నిర్మాణం, డ్రీమ్ వ్యాలీ నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు లింక్ రోడ్డు ఏర్పాటు, ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 లో మంచినీటి స్టోరేజ్ కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నగర శివారు మున్సిపాలిటీ లైన దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరిగిందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకేమైనా పనులు మిగిలిపోయి ఉంటే త్వరలోనే చేపట్టి పూర్తిచేస్తామన్నారు.అనంతరం సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే గారు మౌలిక వసతులైన సిసి రోడ్డు, వాటర్ ట్యాంక్, లింకు రోడ్డు పనులను త్వరీతగతిన చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**మేడ్చల్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** పేదవారికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా గురువారం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ గౌడవల్లి గ్రామం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పార్టీ శ్రేణులు, లబ్దిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం నిలబడేందుకు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు రూ. 5 లక్షలు అందించి, స్వంత ఇల్లు నిర్మించుకునే అవకాశాన్ని కల్పించడం మా ప్రధాన లక్ష్యం అని వజ్రేష్ యాదవ్ అన్నారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అధికారులు సహకరించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నర్సింహులు



యాదవ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, గౌడవల్లి గ్రామం మాజీ మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ రెడ్డి, మాజీ సర్పంచ్ గౌడవల్లి, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు -అభివృద్ధికి మలుపు విజయవంతం: కమిషనర్





**కుత్బుల్లాపూర్ - జున్ 12:(నవభూమి ప్రతినిధి)**100 రోజుల కార్యక్రమం జూన్ 2 నుండి సెప్టెంబర్ 9 తేది వరకుఒక మార్పు - అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో పలు సామూహిక పర్యావరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.. మంచినీటి శుద్ధిపై అవగాహన కల్పించేందుకు క్లోరినేషన్ టెస్టింగ్ నిర్వహించబడింది. ప్రజలకు క్లోరినేషన్ మాత్రలు పంపిణీ చేయడం ద్వారా వారు తాగునీటి స్వచ్ఛతను స్వయంగా పరీక్షించుకునే అవకాశం కల్పించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకున్నారు.మునిసిపల్ సిబ్బంది ఇంటింటా తిరిగి డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం నిర్వహించి తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం అవసరాన్ని వివరించి ర్యాలీ నిర్వహించనైనది. అదే సమయంలో, ఇంటి స్థాయిలో సేంద్రీయ ఎరువులు తయారుచేయడంపై అవగాహన కల్పించి, హోం కంపోస్టింగ్‌ను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా కమిషనర్ నాయకత్వంలో, స్వయం సహాయ సంఘాల సభ్యులు ఎస్ జీ మునిసిపల్ సిబ్బంది నిజాంపేట్ పౌరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కారంచడంలో ఎలాంటి జాప్యం తగదు

## జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి

**మేడ్చల్ - (నవభూమి బ్యూరో)** రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరుగకుండ వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, అత్వేల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని,సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగాఏర్పాటుచేసినిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలనతెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని,



ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**ఉప్పల్ -నవభూమి:**గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.నివాసాలపై విమానం కూలిన ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.

## భగవత్ వెంకట సాయి నగర్ కాలనీ కల్వర్ట్‌కు రు.34లక్షలు మంజూరు

**ఉప్పల్ .- జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** చాలా సంవత్సరాలు గా ఇబ్బంది పెడుతున్న కాలనీవాసుల సమస్య ను తీర్చినందుకు ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి కి కాలనీవాసులు ఏ విజయేందర్ రెడ్డి సర్వ సత్తయ్య యాదవ్,ఏ విజయేందర్ రెడ్డి , గోవింద్ అశోక్క్రిష్ణనవీన్,గోపాల్,పరశురామ్, ఐలేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# 36 మంది అధికారులకు కొత్త పోస్టింగ్‌లు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ద్వారా మొత్తం 36 మంది ఐఏఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. వీరిలో పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, జిల్లా కలెక్టర్లు ఉన్నారు.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆయనకు గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా, నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ నియమితులయ్యారు. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.

హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధ్యతలు అప్పగించారు. సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఇ.నవీన్ నికోలస్‌ను ప్రభుత్వం నియమించింది.

టి. వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్‌గా, సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా (అదనపు బాధ్యతలు), ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా (విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు) నియమితులయ్యారు. సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పి.గౌతమ్, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా పి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావిణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ నియమితులయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడి పిల్లలను చేర్పించాలి

**ఘట్కేసర్- జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈడబ్ల్యూఎస్ కాలనీలోనీ తెలుగు మీడియం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లు పంపించేసిన ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ మంచి ఉద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులు మా పిల్లలను ప్రవేట్ స్కూల్లోకి పోకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తమ పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల భవిష్యత్తుకు బాట వేయాలని. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసించడం వలన నాణ్యమైన విద్యను అనుభవిజ్ఞాన టీచర్లతో బోధించబడుతుంది అని .ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ప్రతిరంగంలో ముందు ఉన్నారని ఆయన అన్నారు.

## మైనార్టీలకు మంత్రి పదవి ఇవ్వాలి

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ పసి హుస్సేన్ వినతి



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 12:గురువారం నాడు ఏసీ గాడ్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు మైనార్టీల సంక్షేమం కోసం పాటు ఆదుతామని మైనార్టీలకుఒక మంత్రి శాఖను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చినందున అమలు చేయాలని ఆయన కోరారు మైనార్టీలకు పదవుల్లో చైర్మన్ పదవి కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించాలని ఆయన కోరారు ఇటీవల ముగ్గురికి మంత్రివర్గంలో చోటు కనిపించినందున మైనారిటీలకు కూడా మంత్రి పదవి కేటాయించాలని ఆయన కోరారు పలుమార్లు ముఖ్య మంత్రికి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ఆయన చెప్పారు మైనార్టీలకు పదవి ఇవ్వడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందారని ఆయన చెప్పారు

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఘనసన్మానం



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి టీం తేదీ:13-06-2025 శుక్రవారం ఉదయం 08 గంటలకు సోమాజిగూడ లోని నూతన గనుల,కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీస్ శాఖల.మంత్రివర్యులు మాన్యశ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి కి ఘనసన్మానం ఏర్పాటు చేయడం జరుగుతుంది హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 12:సంఘ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు కుల పెద్దలందరూ హాజరవుతారని ఆశిస్తూ పిలుపునిస్తున్నాం మీ తాళ్లపల్లి రవి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు 9908894126

## సాయిబాబాను దర్శించుకున్న ఏసీపీ శంకర్ రెడ్డి



మేడ్చల్ -జూన్12 (నవభూమి ప్రతినిధి) మేడ్చల్ లోని సాయిబాబా దేవాలయంలో మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధి బాలు యాదవ్ ఆహ్వానం మేరకు ఏసిపి శేఖర్ రెడ్డి పాల్గొని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఏసిపి శంకర్ రెడ్డి స్వయంగా పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాత్రిక సింహం, చంద్రశేఖర్ రెడ్డి,సాంబమూర్తి శ్రీనివాస్, సంతోష్, విటల్ తదితరులు పాల్గొన్నారు



### ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై

# ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం

- నిర్దేశించిన గడువులోగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయండి
- రెండు పడకల గదుల ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పన
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండకుంటే రద్దు చేయండి




పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రౌండింగ్ అయిన యూనిట్లను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని..డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొంది.. వాటిని వినియోగించని వారి స్థానంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పైన వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులందరూ నిర్మించుకునేలా నిరంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఏర్పడితే.. వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 45 రోజుల గడువులోగా నిర్మాణం పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండకుండా ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు నోటరీ పేరుతో లబ్ధిదారులు తమ ఇళ్లను విక్రయించినట్లు విచారణలో తేలితే వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు. స్థానిక కోట కింద మిగిలిన ఇళ్లను సైతం అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.అదే విధంగా నియోజకవర్గ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న 5500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రత్యేకతను పూర్తి చేయాలని. గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి గౌతమ్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్లో విజ్ఞప్తి చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్లను కేటాయించడం సాధ్యమవుతుందని తెలిపారు.కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్పూర్ , కర్దనూర్, నాగులపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వ్యాపార సముదాయాలోని దుకాణాలను నోటిఫికేషన్ ద్వారా మాత్రమే కేటాయించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులకు మాత్రమే వీటిని అందించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నరసయ్య, పీడి చలపతిరావు, డిఈ రవీందర్, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించకపోతే

# తెల్ల రేషన్‌కార్డ్ రద్దు చేయాలి

- మల్కాజిగిరి జెడ్ పి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ
- కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్




మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి : మల్కాజిగిరి జడ్పీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ , ఉపాధ్యాయులు కలిసి పుస్తకాలను స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేత మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో చిత్తశుద్ధి ఎక్కడ కూడా కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు తమ పిల్లల్ని విధిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. ఒకవేళ తెల్ల రేషన్ కార్డు ఉండి తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తే వెంటనే తెల్ల రేషన్ కార్డులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి స్పష్టమైన జీవో విడుదల చేస్తే కుప్పలు కుప్పలుగా పేద వర్గాలకు చెందిన పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతారని ఆయన సూచించారు. దీనితో పేద వర్గాలకు చెందిన వారు ఆర్థికంగా బలోపేతం అవుతారని బిజెపి నేత శ్రవణ్ పేర్కొన్నారు. పేదవారికి ఉచిత విద్య అందుతే వారు మరే ఉచిత పథకాల వైపు మొగ్గు చూపరని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇచ్చే తెల్ల రేషన్ కార్డు ను సద్వినియోగం చేసుకొని తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తుంటే వారు ఆర్థికంగా బలంగా ఉన్నట్లే అర్థమవుతుంది. అలాంటప్పుడు ఉచిత పథకాలను ఎందుకు సద్వినియోగం చేసుకుంటారని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రశ్నించారు. తెల్ల రేషన్ కార్డులపై ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలంటే తప్పనిసరిగా తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా ప్రత్యేక జీవ తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ శ్రవణ్ స్పష్టం చేశారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే చేపడితే ప్రభుత్వ పాఠశాలలో న్నీ విద్యార్థులతో కళకళలాడుతయాని ఆయన అన్నారు. ఎంతో నైపుణ్యం ఉన్న ప్రభుత్వ టీచర్ల కు ఒక్కొక్కరికి లక్ష వరకు జీతాలు ఇచ్చి మంచి వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధన చేస్తున్నప్పటికీ తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు స్కూల్స్ మాయాజాలంలో పడి పేదవారు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెల్ల రేషన్ కార్డుల జారీ విషయంలో స్పష్టమైన వైఖరిని ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో హెడ్ మిస్ సరస్వతి, హెడ్ మాస్టర్ వెంకట రమణ పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించాలి

### సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత





**మేడ్చల్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ పరిసర ప్రాంతా ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత సూచించారు. మేడ్చల్ ఆర్టీసీ డిపోను సికింద్రాబాద్ రీజినల్మేనేజర్సు చరిత సందర్శించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం డిపోలోని వివిధ శాఖలను సందర్శించి తమ సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలని సకాలంలో బస్సులను నడిపించాలని డిపో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ జి అపర్ణ కళ్యాణి, డిపో మేనేజర్ ఏ సుధాకర్ పాల్గొన్నారు.

## భౌరంపేట్‌లో పాఠశాల విద్యార్థులకు దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు నోట్ బుక్స్,యూనిపామ్స్ అందజేత

**కుత్బుల్లాపూర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** గురువారం 12 వ తేదీ నుండి ప్రారంభం ఐన పాఠశాలలు ఈ సందర్బంగా బౌరంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేసిన మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అనంతరం అంగన్వాడీ బాలలతో కలిసి అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి ,మోడీగారి శ్రీధర్ క్రాంతి, శ్రావణి,శిల్ప, జలేశ్వర్ అంగన్వాడీ టీచర్ డి లలితబాయి పాల్గొన్నారు బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగాఉన్నతస్థాయఉపాధ్యాయులు, పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజనం, ఎన్నో సమాకూర్చిన ఏ విషయం లోనైనా ఏవైనా తక్కువ ఐతే స్థానిక ప్రజాప్రతినిధుల, నాయకుల సహకారంతో కొదువ లేకుండా అన్నీ చూసుకుంటున్న ఉపాధ్యాయులు కావున మీరంతా ఈ పాఠశాలకు దేశానికి ఎంతో గొప్ప పేరు తీసుక రావాలని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నానన్నారు







## బుడిఈడి పిల్లలను పాఠశాలలో చేర్పించాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** నేడు ప్రపంచ బాలకార్మిక నిర్మూలన దినోత్సవంపురస్కరించుకొని నేటి నుండి పాఠశాలలు ప్రారంభం ఐన సందర్బంగా మన పరిధిలో కనీసం పదవ తరగతి వరుకు ప్రాథమికొన్నత విద్యను అభ్యసించేలా 15 ఏండ్ల లోపు పిల్లలు పనిలోకి వెళ్లకుండా పాఠశాలకు పంపించే బాధ్యత ప్రతి ఒక్కరం తీసుకోవాలని కోరుకుంటూ మన భారత దేశం నూరు శాతం అక్షరాస్యత సాధనలో అందరం భాగస్వాములు కావాలని దుండిగల్ మున్సిపల్ బిజేపి అధ్యక్షులు ఫీసర కృష్ణా రెడ్డి కోరారు .

## డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశం



**సరూర్‌నగర్-నవభూమిప్రతినిధి:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్ బ్రాంచ్‌లో ఈరోజు. 12వ తేదీ జూన్ 2025 పాఠశాల పున: ప్రారంభం సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులను స్వాగతిస్తూ వారిని ఉద్దేశించి డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి ఫౌండర్ చైర్మన్, ఎస్ ఎస్ సి ఫలితాలు - 2024 -25 రంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానము, తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానాన్ని సాధించిన ఘనత మన స్కూల్ కి దక్కిందని, ఈ సంవత్సరము 2025 - 26 అకాడమిక్ ఇయర్లో మన తెలంగాణ రాష్ట్రంలోమన స్కూలు విద్యార్థిని విద్యార్థులుగా, బాధ్యతగా క్రమశిక్షణతో కూడుకున్న పట్టుదల కృషి తో మొదటి స్థానాన్ని దక్కించుకోవడానికి , ప్రోత్సహిస్తూ,మెలుకులను అందిస్తూ మార్గ నిర్దేశం చేస్తున్న సందర్భం.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్‌గా బుగ్గపల్లి పరమేష్ నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్- నవభూమి** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ బుగ్గపల్లి పరమేష్ ను రాష్ట్ర ఎస్సీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం నియమించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం బుగ్గపల్లి పరమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుగ్గపల్లి పరమేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఎస్సీ విభాగ్య అధ్యక్షులు నాగరి గారి ప్రీతం, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, మోహన్ రెడ్డి, సందీప్, భగవాన్, చందు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాలలో ఉన్న హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్బంగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యతమైన విద్యాబోధనలు ఉపాధ్యాయులు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకొని మంచి ఉద్యోగాలతో క్రీడాకారులుగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,మాజీ వార్డ్ నెంబర్లు,నాయకులు. యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం అంగన్వాడి సెంటర్లతోనే సాధ్యం

### జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టికాహారం అందిచడం అంగన్వాడి సెంటర్లతోనే సాధ్యంమవుతుందని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని వావిలాల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందచేశారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ మహిళలకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తున్నారని మహిళలందరూ అంగన్వాడి సెంటర్లలో అందించే పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ మహిళలకు పుట్టబోయే పిల్లలకు దోహదపడుతుందని. పుట్టబోయే పిల్లలకు కావలసిన పోషక పదార్థాలు కలిగి ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, మాజీ వార్డ్ నెంబర్లు,యువజన సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## కొడకంచి,పుట్టగూడాలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డె కృష్ణ

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** జిన్నారం మండలం పరిధిలోని కొడకంచి,పుట్టగూడ గ్రామల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్బంగా గ్రామపంచాయతీ సెక్రటరీ ఉమామహేశ్వర్ మరియు వడ్డే కృష్ణ గారు ఉపాధ్యాయుల చేతుల మీదగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిలాష్ గౌడ్, వీరేందర్, కృష్ణ, రాజు, మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# హాస్టల్ బిల్డింగ్ నుంచి వదులుతున్న డ్రైనేజీ నీరు కుంటలో చేరడంతో కలుషితం

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు






**ఘట్కేసర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం ఇన్ఫోసిస్ కంపెనీ పక్కన ఉన్న హాస్టల్స్ బిల్డింగ్స్ నుండి వదులుతున్న డ్రైనేజీ నీరంతా గ్రామంలోని కుంటలో చేరి నీరంతా కలుషితమైపోతున్నాయి అని గతంలో చాలా సార్లు పలువురు గ్రామస్తులతో, రైతులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయంలో 29-1-2025 నాడు పిర్యాదు చేసిన సంగతి అందరికి తెలిసిందే, ఇంతవరకు ఎలాంటి చర్యలు తిసుకోకపోవడంతో, ఈరోజు బార్ కౌన్సిల్ మెంబర్ చేరుకు భరద్వాజ్ గౌడ్ కోర్టు నుంచి మున్సిపల్ అధికారులకు నోటిసుల పెపర్లతో కమిషనర్ ని కలిసి నాలుగు వారల్లో దీనికి సంబంధించిన వివరాలు ఏమిటో తెలియజేయాలని వచ్చిన కోర్టు ఆదేశాలను గ్రామంలోని కోంత మంది యువకులతో కలిసి ఇవ్వడం జరిగింది...

# పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన,ప్రత్యేక అధికారిణి,ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణిరెడ్డి



**ఉప్పల్ -నవభూమి :**ఉప్పల్ డిపో వద్ద డిపార్ట్మెంటల్ పరీక్ష జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేక అధికారిని,ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు,పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు, డిపార్ట్మెంటల్ పరీక్షలు రాసే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈకార్యక్రమంలో ఉప్పల్ ఆర్ఐ పి,సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ కలిసిన ఆటో యూనియన్ నాయకులు కే కుమార్

**కుత్బుల్లాపూర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** అభయ ఆంజనేయ స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కె కుమార్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కె ఎస్ ఆర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోరఘు,హరిబాబు,మహిపాల్, రాజు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ముళిపావని జంగయ్య గౌడ్ చేతులమీదుగా

# ఉచితంగా బుక్స్ యూనిఫామ్ అందజేత







**ఘట్కేసర్ - జూన్ 12:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో భాగంగా ఘట్కేసర్ మున్సిపల్ పట్టణం లోని బాల బాలికల పాఠశాలలో ఉచితంగా బుక్స్ యూనిఫామ్ అందిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ప్రధాన ఉపాధ్యాయులు పాపి రెడ్డి , విజయఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముందుగా విద్యార్థులకి పెద్దపిట వేసింది అని వేసవి ప్రారంభం అయినా మొదటి రోజే విద్యార్థులకు యూనిఫామ్ అదేవిధంగా పాఠ్య పుస్తకలు, మరియు వంట గదికి కావాల్సిన వంట సామాగ్రి సైతం ప్రవేశపెట్టింది అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్‌లు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉత్తమ మౌలిక సదుపాయాలు మరియు ప్రభుత్వ సంస్థల్లో చదివిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రవాణా ఛార్జీలు, ఐఐటీ .బాసరలో ప్రవేశం ఉన్నత విద్య స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారంచేయాలనిప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ప్రధానోపాధ్యాయులు తరగతి గదులు మరియు పాఠశాల పరిసరాల శుభ్రతను మరియు పాఠశాలకు నీటి సరఫరాను కూడా నిర్ధారించుకోవాలి. జూన్ నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు మరియు కుట్టిన యూనిఫామ్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని వారికి సూచించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు నాశ్రీన్ సుల్తానా, కడుపొల్ల మల్లేష్ , మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్ , డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు , ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ మొయినార్టీ సెల్ అధ్యక్షులు ఫరూక్ నాయకులు సిరాజ్ , నర్సింగ్ రావు ,కాయుమ్ , రఫిక్ సల్మాన్ రాజ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ముగ్గురు పిల్లల అదృశ్యం



**కుత్బుల్లాపూర్ - జూన్ 12:(నవ భూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు పిల్లలు సాయంత్రం 5 గంటల నుండి కనపడలేదు.సాయి (9)భరత్ కుమార్ (6) కుశాంత్ (3) ఆచూకీ తెలిసిన వారు జగద్గిరిగుట్ట పిగ్స్ కు ఫోన్ నెంబర్ 9490617157 కు సమాచారం అందించాలనీ పోలీసులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డికి వినతిపత్రాల అందజేత

**కుత్బుల్లాపూర్ - జూన్ 1(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కాలనీ బస్తి ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డికి తెలియజేసి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం హన్మంతన్న సానుకూలంగా స్పందించి సదురు అధికారులతో మాట్లాడి విలైయింత త్వరలో పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు.



# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన జక్కిడి శివచరణ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 12 జూన్** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు యువజన సర్వీసుల శాఖ నూతన మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీ హరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ..

# రైతుల భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**ఇబ్రహీంపట్నం, జూన్ 12 (నవభూమి ప్రతినిధి):** రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని గడ్డమల్లయ్యగూడ గ్రామ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల దగ్గరకే రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రభుత్వం పంపి భూ సమస్యలు పరిష్కరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూములకు సంబంధించి అనేక రకాల పౌర సేవలతోపాటు ప్ర భుత్వ పథకాలకు అవసరమైన పలురకాల ధ్రువీకరణపత్రాలు ఉచితంగా అందిం చేందుకు ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు న్యాయం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.